# కాంగ్రెసోళ్లు చేసేదేమీలేదు

- ఆశీర్వదించండి.. ప్రజాసేవకుడిగా ఉంటా
- రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో రావడం ఖాయం
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్
- మండలంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి ఘన స్వాగతం



ధర్మాపురంలో ప్రచారం మాట్లాడుతున్న ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, పక్కన ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్


మాడ్గులపల్లి, నవంబర్ 18: 50 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెసోళ్లు అప్పుడు ఏమి చేయలేదని, ఇప్పుడు కూడా వారు చేసేదేమీ లేదని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ ఎద్దేవా చేశారు. శనివారం మండలంలోని ధర్మాపురం, గోపాలపురం, మాచనపల్లి, కేశవాపురం, నారాయణపురం, గారెకుంటపాలెం, కన్నెకల్ గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అభిమానులు, కార్యకర్తలు పూల దండలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మహిళలు ఎమ్మెల్యే భగత్‌కు మంగళ హారతులు పట్టి తిలకం దిద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భగత్ మాట్లాడుతూ ఆశీర్వదించి .. మరోసారి గెలిపిస్తే ప్రజా సేవకుడి ఉంటానని తెలిపారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. పలు దఫాలుగా ఎమ్మెల్యేగా గెలిచి వివిధ శాఖల్లో మంత్రిగా పనిచేసిన జానారెడ్డి ప్రజలకు చేసిందేమి లేదని ఆరోపించారు. 2018లో నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలిచిన తరువాత నియోజకవర్గ అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. రాష్ట్రంలో తొమ్మిదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్ పింఛన్లను పెంచడంతో పాటు రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలను అమలు చేశారని తెలిపారు. గ్రామాల్లో ఐకేపీ సెంటర్లను ఏర్పాటు చేసి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు చేసి రైతుల అకౌంట్లలో డబ్బులు వేసి ఘనత బీఆర్ఎస్‌దేనన్నారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతి ఇంట్లో కేసీఆర్ పథకం ద్వారా లబ్ధి పొందారని తెలిపారు. 2014లో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలనే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో చేర్చిందని ఎద్దేవా చేశారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. పోకల శ్రీవిద్య, రాజు, బీఆర్ ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, ఏఎంసీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పగిళ్ల సైదులు, మాజీ ఎంపీపీ దాసరి నర్సింహా, జిల్లా కోఆప్షన్ మెంబర్ మోసిన్‌అలీ, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పిచ్చిరెడ్డి, సర్పంచ్‌లు చింతరెడ్డి మహేశ్వరియాదగిరెడ్డి, జొన్నలగడ్డ విజయశ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ కొత్త శ్రీను, కన్నెబోయిన నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు బారెడ్డి రామాంజిరెడ్డి, దాసరి నాగయ్య, బందా రం సైదులు, చింతరెడ్డి లింగారెడ్డి, గోవింద్‌రెడ్డి, దాసరి నాగయ్య, మల్లికంటి గోపాల్, కృష్ణయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు

నిడమనూర్ : దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్నాయని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని గుంటిపల్లి, జంగాల గూడెం, జూలకంటివారిగూడెం, బంటువారిగూడెం, ఎర్రగూడెం, మారపాక, గోవిందన్నగూడెం, లక్ష్మీపురం, కట్టవారిగూడెం, వెంకటాపురం, వంగాల గూడెం, నందికొండవారిగూడెం, ఊట్కూర్ గ్రామాల్లో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, జెడ్పీ ఇరిగి పెద్దులుతో కలసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భగత్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయడం అంటే ప్రజలు కరెంట్ కష్టాలు, అవినీతిపాలనను కొనితెచ్చుకోవడమేనని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ నాయకత్వలో నాగార్జున సాగర్ నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ది సాధించింద ని తెలిపారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వృద్ధులకు రూ.2016, దివ్యాంగులకు రూ.4016 లు ఇస్తుందని గుర్తు చేశారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ బొల్లం జయమ్మ, మార్కెట్ కమిటీ చైర్మ న్లు మర్ల చంద్రారెడ్డి, జవ్వాజి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటి సత్యపాల్, ఎంపీపీ సలహదారుడు బొల్లం రవి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోలే డేవిడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, హాలియా మార్కెట్ వైస్ చైర్మన్ రామలింగయ్య, జీవన్‌రావు, దేవస్థానకమిటీ చైర్మన్ లింగప్ప, సర్పంచ్ గుండెబోయిన రాంబాబు, నాగలక్ష్మి, రమణారెడ్డి, అలుగుబెల్లి మమతకోటిరెడ్డి, పోలేపల్లి సంధ్యారాణి సైదులు, మేరెడ్డి వెంకటరమణ, బిక్షం, పిట్టల రమేశ్, మారకొండయ్య, జానయ్య ఉన్నారు.



నిడమనూరులో ప్రచారంలో కోలాటం ఆడుతున్న మహిళలు



కుంకుడుచెట్టులో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

### ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్

త్రిపురారం, నవంబర్ 18: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్ అన్నారు. శనివారం మండలంలోని నీలాయగూడెం కుంకుడుచెట్టు గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే భగత్, ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ యువజన నాయకుడు ముడిమళ్ల భరత్‌రెడ్డి, కుంకుడుచెట్టుతండా గ్రామ అధ్యక్షుడు సర్దార్‌నాయక్, సీనియర్ నాయకులు నేనావత్ ధర్మతోపాటు 20కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. పీఏసీఎస్ చైర్మన్ జయరాంనాయక్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచారి, మహిళ అధ్యక్షురాలు ధనలక్ష్మి, రేపాల నాగయ్య, నాగలక్ష్మిరాందాస్, ఉపసర్పంచ్ సురేష్ పాల్గొన్నారు.

## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి



గుర్రంపోడులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి

గుర్రంపోడ్, నవంబర్ 18: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పిట్టలగూడెం, గాసీరింతండా, జూనూంతుల గ్రామాల నుంచి 102 కుటుంబాలు బీఆర్ఎస్‌లోకి చేరాయి. వారికి గులాబీ కండువాలు కప్పి గోపాల్‌రెడ్డి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నోముల భగత్ భారీ మెజార్టీతో గెలిపించేందుకు తన వంతు కృషిచేస్తామని తెలిపారు. నోముల భగత్‌ను ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ గులాబీ జెండా కిందకు రావాలని కోరారు. కేసీఆర్ నాయకత్వంలో ఎనలేని ప్రగతి సాధించామన్నారు. కారు గుర్తుకు ఓటేసి భగత్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయల రవి, వైస్ ఎంపీపీ రామేశ్వరీధనంజయ్, బైరు బలరాములు, సుల్తాన్‌పురం సర్పంచ్ వాడపల్లి రంగమ్మచంద్రమౌళి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కారు చీకట్లే



త్రిపురారంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి

- నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి

త్రిపురారం, నవంబర్ 18: కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి ఆపార్టీకి ఓటేస్తే రాష్ట్రంలో కారు చీకట్లు కమ్ముకుంటాయని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అన్నిగ్రామాల్లో ఎమ్మెల్యే నోముల భగత్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని అన్నారు. ఈ ప్రచారంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి, గగ్గనపల్లి వనజ, సుధాకర్‌రెడ్డి, షేక్ సయ్యద్, దస్తగిరి, వెంకటేశ్వర్లు, బాలు, మడుపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపు ఖాయం

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోవిందుయాదవ్

చందంపేట, నవంబర్ 18: బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గెలుపొందడం ఖాయమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోవిందుయాదవ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం చందంపేట మండలంలోని మండలంలోని పాత తెల్దేవర్‌పల్లి, ఉస్మాన్‌కుంట, సర్కిల్‌తండా, గుంతల్‌తడా, పాత కంబాలపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, లాల్‌సింగ్, లక్ష్మానాయక్, మద్దిమడుగు రవి, ముత్తు, వెంకటయ్య, రవినాయక్, శవ్వ నారాయణయాదవ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ గెలుపు ఖాయం

- నందికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ



పైలాన్‌కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న నందికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ

నందికొండ, నంబర్ 18: అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ అధిక మెజార్టీతో గెలవడం ఖాయమని నందికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల సత్యనారాయణ అన్నారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కుడు కర్న బ్రహ్మానందరెడ్డితో కలసి శనివారం పైలాన్ కాలనీ లోని 10వ, 7వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల సత్యనారాయణ మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పాటుపడే బీఆర్ఎస్‌నే ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అంతకు ముందు అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. వార్డు అధ్యక్షులు సురేష్, శ్రీను, నాయకులు శరత్‌రెడ్డి, హేమావతి, మస్తాన్, రాహుల్, దీరజ్ పాల్గొన్నారు.